క్లుప్తంగా

మండల సమావేశం రేపు

పుంగనూరు: మండల సర్వసభ్య సమావేశం శనివారం ఉదయం 10.30 గంటలకు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ వెంగమునిరెడ్డి తెలిపారు. గురువారం ఆయన ఈమేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. సమావేశానికి మండల అధికారులు, ప్రజాప్రతినిధులు తప్పక హాజరుకావాలని కోరారు.

ఉత్తమ సేవలకు పురస్కారాలు


పురస్కారాలు అందుకున్న ఉద్యోగులు

చౌడేపల్లి: స్వాతంత్ర్య దినోత్సవంలో భాగంగా ఉత్తమ సేవలందించిన ఎనిమిది మంది ఉద్యోగులు ఉత్తమ సేవా పురస్కారాలు అందుకున్నట్లు తహసీల్దార్ హనుమంతు నాయక్ తెలిపారు. డిప్యూటీ తహసీల్దార్ మాధవి, వీఆర్వోలు రాజన్న, దేవకుమార్, బాలాజి, సచివాలయ సంక్షేమ కార్యదర్శులు మోహన్‌కృష్ణ, అనీషా, వీఆర్‌ఏలు భాస్కర్, సుమంత్‌కుమార్ అందుకున్నారు. వీరిని పలువురు అభినందించారు.

20న శ్రీరాఘవేంద్రస్వామి ఆరాధనోత్సవాలు

పుంగనూరు: పట్టణంలోని బ్రాహ్మణవీధిలోని శ్రీరాఘవేంద్రస్వామి మఠంలో ఈనెల 20 నుంచి స్వామివారి 353వ వార్షిక ఆరాధన ఉత్సవాలు నిర్వహించనున్నారు. గురువారం హరిహర బ్రాహ్మణ యువజన సంఘ నేతలు రాజేష్, పవన్ మాట్లాడుతూ 22 వరకు మూడు రోజులపాటు జరిగే ఉత్సవాలలో ఉదయం పంచామృతాభిషేకం, అలంకరణ, పూజతో పాటు మధ్యాహ్నం ప్రసాద వినియోగం నిర్వహించనున్నట్లు తెలిపారు. భక్తులు ఆరాధన ఉత్సవాల్లో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని వారు కోరారు.

సచివాలయ సర్వేయర్‌కు ఉత్తమ సేవా పురస్కారం


పురస్కారం అందుకుంటున్న రోజారమణి

పెద్దపంజాణి: పెద్దపంజాణి సచివాలయంలో విలేజ్ సర్వేయర్‌గా పనిచేస్తున్న రోజారమణిని జిల్లా అధికారులు స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా ఉత్తమసేవా పురస్కారంతో సత్కరించారు. గురువారం జిల్లా కేంద్రం చిత్తూరులో జరిగిన కార్యక్రమంలో ఆమెకు జిల్లా అధికారులు ప్రశంసాపత్రాన్ని అందజేశారు. ఆమెను రెవెన్యూ ఉద్యోగులు అభినందించారు.

14న జాతీయ లోక్‌అదాలత్

పుంగనూరు: పుంగనూరు కోర్టు ఆవరణలో సెప్టెంబర్ 14న జాతీయ లోక్‌అదాలత్ నిర్వహిస్తున్నట్లు న్యాయమూర్తి శిరీష్ తెలిపారు. గురువారం న్యాయమూర్తి న్యాయవాదుల సంఘ అధ్యక్షుడు ఆకుల చెన్నకేశవులు, న్యాయవాదులతో కలసి సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ జాతీయ లోక్‌అదాలత్ ద్వారా రాజీకి అనువైన కేసులను పరిష్కరించేందుకు న్యాయవాదులు, అధికారులు కృషి చేసి రాజీ చేయాలని కోరారు.

డాక్టర్ దినేష్‌కుమార్‌కు ఉత్తమ అవార్డు


అవార్డు తీసుకుంటున్న దినేష్‌కుమార్ నాయక్

రొంపిచెర్ల: రొంపిచెర్ల పీహెచ్‌సీ వైద్యులు డాక్టర్ దినేష్‌కుమార్‌నాయక్ ఉత్తమ అవార్డు అందుకున్నారు. చిత్తూరులో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర వైద్యశాఖ మంత్రి సత్యకుమార్ చేతుల మీదుగా ఉత్తమ అవార్డును, ప్రశంసాపత్రాన్ని అందుకున్నారు. విధి నిర్వహణలో మంచి ప్రతిభ చూపడంతో రొంపిచెర్ల పీహెచ్‌సీ జిల్లాలో మొదటి స్థానంలో నిలిచింది. దీంతో జిల్లా ఉన్నతాధికారులు డాక్టర్ దినేష్‌కుమార్‌కు ఉత్తమ అవార్డు అందజేశారు. డాక్టర్ దినేష్‌కుమార్‌నాయక్‌ను డాక్టర్ వినయ్, సిబ్బంది అభినందించారు.

వాకర్స్ అసోసియేషన్ మెడికల్ క్యాంప్

చిత్తూరు కార్పొరేషన్: స్థానిక నగరవనంలో చిత్తూరు వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉచిత మెడికల్ క్యాంప్‌ను నిర్వహించారు. కార్యక్రమాన్ని డీఎఫ్‌ఓ చైతన్యకుమార్‌రెడ్డి జెండా వందనం చేసి ప్రారంభించారు. పలువురికి బీపీ, షుగర్, డెంటల్ పరీక్షలు వైద్యులు నిర్వ హించారు. వాకర్స్ అసోసియేషన్ చేస్తున్న సేవ లను డీఎఫ్‌ఓ కొనియాడారు. ఎఫ్‌ఆర్వో థామ స్, అసోసియేషన్ రీజనల్ కౌన్సిలర్ ప్రతాప్, గౌరవాధ్యక్షుడు రవి, అధ్యక్షుడు పార్థసారథి, కార్యదర్శి సురేంద్రబాబు, కోశాధికారి బాలాజీరావు, నేత మహ్మద్‌బాషా పాల్గొన్నారు.

మువ్వన్నెల జెండా రెపరెపలు

పలమనేరు, పుంగనూరు, కుప్పం నియోజకవర్గాల వ్యాప్తంగా స్వాతంత్ర్య దినోత్సవ సంబరాలు మిన్నంటాయి. గురువారం ఉదయం వాడవాడలా జాతీయజెండాను ఎగురవేసి వందనం సమర్పించారు. స్వాతంత్ర్య సమరయోధుల స్మృతులను నెమరువేసుకున్నారు. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కార్యాలయాల్లో జెండా పండుగను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

- వాడవాడలా పంద్రాగస్టు వేడుకలు
- ఇంటింటిపై త్రివర్ణ పతాకం

పుంగనూరు: స్వాతంత్ర్య దినోత్సవంలో భాగంగా గురువారం కోర్టు ఆవరణలో న్యాయమూర్తి శిరీష్, న్యాయవాదుల సంఘ అధ్యక్షుడు ఆకుల చెన్నకేశవులు, న్యాయవాదులు, సిబ్బంది కలసి పతాకావిష్కరణ చేశారు. అలాగే మున్సిపాలిటీలో కమిషనర్ నరసింహప్రసాద్ జెండాను ఎగరేశారు. శుభారాం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ డాక్టర్ రాజశేఖర్ ఆధ్వర్యంలో జాతీయజెండా ఎగరేశారు. కల్లూరు జెడ్పీ హైస్కూల్‌లో హెచ్‌ఎం వెంకట్రమణారెడ్డి ఆధ్వర్యంలో పతాకావిష్కరణ చేశారు. పట్టణంలోని ఎంబీటీ రోడ్డులో రాయలసీమ చిల్డ్రన్స్ అకాడమీ డైరెక్టర్ చంద్రమోహన్‌రెడ్డి, తహసీల్దార్ రాములు జెండా ఎగరేశారు. బాష్యం స్కూల్‌లో హెచ్‌ఎం సుబ్రమణ్యం, ఎస్‌ఐ సుబ్బారెడ్డి పతాకావిష్కరణ చేశారు.

సదుంలో..

సదుం: మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. జాతీయ జెండా ఎగుర వేసి గౌరవ వందనం చేశారు. కలకటవారిపల్లెలో సీనియర్ సిటిజన్లను సన్మానించారు. ఎర్రాతివారిపల్లెలో విద్యాసామగ్రి పంపిణీ చేశారు. సదుం జెడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ప్రభుత్వ వైద్యశాలలో సిబ్బందిని లయన్స్‌క్లబ్ సభ్యులు సన్మానించారు.

రొంపిచెర్లలో..

రొంపిచెర్ల: స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దార్ లోకేష్, ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ రెడ్డెప్పచ్చారి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ వినయ్, ఎమ్మార్వో కార్యాలయంలో ఎంఈఓ ఇందిర, పోలీస్‌స్టేషన్‌లో ఏఎస్‌ఐ మధు, అంబేడ్కర్ విగ్రహం వద్ద ఎంఆర్‌పీఎస్ నేతలు జాతీయ జెండాను ఎగుర వేశారు. రొంపిచెర్ల బాలుర, బాలికల, కేజీబీవీ, మోడల్ స్కూల్‌లో సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. ఎంఈఓ శ్రీనివాసులు, ప్రిన్సిపల్ సరళ, హెచ్‌ఎం లక్ష్మీదేవి, సుజాత, లోకనాథరెడ్డి పాల్గొన్నారు.

బైరెడ్డిపల్లెలో..

బైరెడ్డిపల్లి: మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ మొగసాల రెడ్డెప్ప జెండా ఎగరేశారు. తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ మాధవరాజు, ఎమ్మార్వో కార్యాలయం వద్ద ఎంఈఓ-2 సుబ్రమణ్యం, పీహెచ్‌సీ వద్ద వైద్యాధికారి విజయ్‌చంద్ర జెండా ఎగరేశారు. మండల పరిధిలోని సచివాలయ వద్ద ఆయా సర్పంచులు, పాఠశాలల్లో హెచ్‌ఎంలు ఎగురవేశారు. బైరెడ్డిపల్లె అగస్త్యటెక్నో స్కూల్ విద్యార్థులు పురవీధుల గుండా ర్యాలీ నిర్వహించి చెక్‌పోస్టు కూడలిలో దేశభక్తి గీతాలను పాడి వినిపించారు.

గంగవరంలో..

గంగవరం: అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో, కార్యాలయాల్లో ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు వివిధ స్వాతంత్ర్య సమరయోధుల వేషధారణలో పిల్లల నృత్య ప్రదర్శన అలరించింది. ఎంపీడీఓ, పంచాయతీ కార్యాలయాలు, జెడ్పీ హైస్కూల్‌లో ఎంపీపీ వెంకటరమణ, జెడ్పీటీసీ పార్వతి, సర్పంచ్ చంద్రమ్మ, ప్రజాప్రతినిధులు, కలసి జెండా ఎగురవేశారు. ఏఎంసీ మాజీ చైర్మన్ ప్రహ్లాద, సర్పంచుల సంఘం అధ్యక్షుడు గిరిరాజారెడ్డి, వైఎస్సార్‌సీపీ నేత చంద్రప్ప పాల్గొన్నారు.

కుప్పంలో..

కుప్పం: మున్సిపాలిటీ కార్యాలయంలో చైర్మన్ డా.సుధీర్, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ కలసి జాతీయ జెండాను ఎగరేశారు. అనంతరం పట్టణ బాలుర ఉన్నత పాఠశాల, పరమసముద్రం ప్రాథమికోన్నత పాఠశాలలో జరిగినా స్వాతంత్ర్య దినోత్సవంలో మున్సిపల్ చైర్మన్ పాల్గొన్నారు. అలాగే ద్రవిడ వర్సిటీలో వైస్ చాన్స్‌లర్ దొరస్వామి జెండాను ఆవిష్కరించారు.



పుంగనూరు శుభారాం డిగ్రీ కళాశాలలో స్వాతంత్ర్య దిన సంబరాలు

చౌడేపల్లెలో..

చౌడేపల్లి: బోయకొండ గంగమ్మ ఆలయ అడ్మినిస్ట్రేషన్ కార్యాలయం వద్ద టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి చల్లా రామచంద్రారెడ్డి జాతీయ జెండాను ఎగరేశారు. ఈఓ ఏకాంబరం పాల్గొన్నారు.

పెద్దపంజాణిలో..

పెద్దపంజాణి: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ ఎన్.రెడ్డెప్ప, తహసీల్దార్ కార్యాలయం వద్ద ఇన్‌చార్జ్ తహసీల్దార్ ప్రసన్నకుమార్ జాతీయ జెండా ఎగరేశారు. రాయలపేట సర్పంచ్ అరుణ పారిశుధ్య కార్మికులకు దుస్తులు వితరణ చేశారు.

పలమనేరులో..

పలమనేరు: స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ఎమ్మెల్యే అమరనాథ్ రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ చాముండేశ్వరి, కౌన్సిలర్లు, టీడీపీ, వైఎస్సార్ సీపీ నాయకులు, అధికారులతో కలసి జెండా ఎగురవేశారు.. బాపూజీ ఉద్యానవనంలో గాంధీ విగ్రహానికి, అంబేడ్కర్ విగ్రహాలకు మున్సిపల్ పాలకవర్గంతో కలసి ఆయన నివాళులర్పించారు. పట్టణంలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయం వద్ద మున్సిపల్ చైర్‌పర్సన్ చాముండేశ్వరి జెండాను ఎగురవేశారు. స్థానిక సబ్‌కోర్టు వద్ద సీనియర్ సివిల్ జడ్జి శ్రీనివాసరావు జెండాను ఆవిష్కరించారు. మార్కెట్ కమిటీ కార్యాలయం వద్ద కార్యదర్శి సంజీవకుమార్ అధికారులతో కలసి ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. అదే విధంగా డీఎస్పీ కార్యాలయం వద్ద డీఎస్పీ విష్ణురఘువీర్, సీఐ కార్యాలయం వద్ద సీఐ చంద్రశేఖర్ జెండాను ఎగురవేశారు. ఏరియా ఆస్పత్రి వద్ద మమతారాణి, తహసీల్దార్, ఎంపీడీఓ కార్యాలయం వద్ద అధికారులు జెండా ఎగురవేశారు. స్థానిక మసీదులో సీఐ చంద్రశేఖర్ జెండా ఆవిష్కరించి మొక్కలను నాటారు. ఈ సందర్భంగా వేలాది మొక్కలను లారీ డ్రైవర్స్ అసోషియేషన్ నాయకులు జిలానీ పిల్లలకు పంపిణీ చేశారు. ఎంఈఓ కార్యాలయం వద్ద ఎంఈఓ లీలారాణి జెండా ఎగురవేశారు. మండలంలోని సముద్రపల్లి పరాగ్ డైరీ నిర్వాహకులు 108 ఉద్యోగులను ఘనంగా సన్మానించి వారిసేవను కొనియాడారు. ఈ సందర్భంగా 108 సిబ్బంది బాబా, మోహన్‌బాబు, మనోజ్, శివ, భవాని, ప్రదీప్ పాల్గొన్నారు.


పలమనేరు: వైఎస్సార్‌సీపీ కార్యాలయం వద్ద జెండా వందనం చేస్తున్న చాముండేశ్వరి

ఉద్యోగులకు ప్రశంసాపత్రాలు....

పట్టణానికి చెందిన మున్సిపల్ ఉద్యోగులు రవిరెడ్డి,మునివెంకటప్ప, వెంకటేష్, మాధవి, కళావతిలను జిల్లా కార్యాలయంలో జరిగిన పంద్రాగస్టు వేడుకల్లో వారి సేవలకు గుర్తింపుగా సేవా పతకాలను అందజేశారు.

సేవా కార్యక్రమాలు....

పట్టణానికి చెందిన హ్యూమన్‌రైట్స్ కౌన్సిల్ సంఘ నిర్వాహకులు సుభాన్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల పిల్లలకు రూ.6వేల విలువజేసే విద్యాసామగ్రిని పంపిణీ చేశారు. పట్టణానికి చెందిన సమాజ సేవకుడు మోహన్ అనాథలకు జాతీయ జెండాలను అమర్చి భోజనం ప్యాకెట్లను పంపిణీ చేశారు. కొత్తపేట పాఠశాలలో జరిగిన కార్యక్రమానికి రాష్ట్ర వైఎస్సార్‌సీపీ కార్యదర్శి మురళీకృష్ణ హాజరయ్యారు. మాజీ పట్టణ కన్వీనర్ మండీ సుధా, మున్సిపల్ కౌన్సిలర్లు, మండలంలోని సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు, సచివాలయాల సిబ్బంది పాల్గొన్నారు.


పెద్దపంజాణి: ఎంపీడీఓ కార్యాలయంలో..


గంగవరంలో..


కుప్పం ద్రవిడ వర్సిటీలో..


కుప్పం: మున్సిపాలిటీలో మున్సిపల్ చైర్మన్, ఎమ్మెల్సీ


కలెక్టర్ నుంచి సేవా పురస్కారాన్ని అందుకుంటున్న మున్సిపల్ ఉద్యోగులు


సదుం: సీనియర్ సిటిజన్లకు సన్మానం


రొంపిచెర్ల ఎమ్మార్వో కార్యాలయంలో..


బైరెడ్డిపల్లెలో..


పలమనేరులో పీపీఎస్ ఏపీఎన్జీఓల ర్యాలీ


పాతపేట మసీదులో మొక్కలు నాటుతున్న సీఐ చంద్రశేఖర్,


పలమనేరు: ఏఎంసీ వద్ద ఎమ్మెల్యే అమరనాథరెడ్డి



పుంగనూరు: ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ భాస్కర్‌రెడ్డి, రహమత్ నగర్‌లో పతాకావిష్కరణ చేస్తున్న ఫక్రుద్దీన్‌షరీఫ్

రాష్ట్రంలో అరాచక పాలన


కాలిపోయిన ట్రాక్టర్‌ను పరిశీలిస్తున్న నేతలు

బైరెడ్డిపల్లి: కూటమి ప్రభుత్వం ఏర్పడిన ప్పటి నుంచి రాష్ట్రంలో అరాచక పాలన కొనసాగుతోందని రాష్ట్ర వైఎస్సార్‌సీపీ కార్యదర్శి బైరెడ్డిపల్లె క్రిష్ణమూర్తి అన్నారు. గురువారం బైరెడ్డిపల్లెకు చెందిన శేషేగౌడు ట్రాక్టర్‌ను గుర్తుతెలియని వ్యక్తులు నిప్పు పెట్టిన విషయం తెలుసుకొని నేరుగా వెళ్లి పరిశీలించారు. బైరెడ్డిపల్లెలో గత రెండు నెలలుగా వైఎస్సార్‌సీపీ నేతలపై దాడులకు పాల్పడ్డారని, ప్రస్తుతం వైఎస్సార్‌సీపీ నేతల ఆస్తులను కాల్చివేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దాడులు ఇలాగే కొనసాగితే తగిన గుణపాఠం చెప్పాల్సిన పరిస్థితి వస్తుందన్నారు. సర్పంచులు రమణారెడ్డి, బాలక్రిష్ణగౌడ్, వెంకటేష్ పాల్గొన్నారు.

విద్యార్థులకు నగదు పురస్కారాలు


పురస్కారాలు అందుకున్న విద్యార్థులు

రొంపిచెర్ల: రొంపిచెర్ల బాలుర ఉన్నత పాఠశాలలో పదో తరగతి పరీక్షలలో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు పూర్వ విద్యార్థులు నగదు పురస్కారాలను ప్రదానం చేశారు. పదిలో మొదటి స్థానం సాధించిన అబిబుల్లాకు రూ.2,116, ద్వితీయ స్థానం సాధించిన గోవర్ధన్‌కు రూ.1,516, తృతీయ స్థానం సాధించిన షమీవుల్లాకు రూ.1,516, ఆసీఫ్‌కు రూ.1016 ప్రదానం చేశారు. పూర్వ విద్యార్థులు సూర్యప్రకాష్, మునిరాజ, సమీవుల్లా, వెంకటరత్నం, షఫీ, షౌకత్, హెచ్‌ఎం లోకనాథరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తిరుమలకు పాదయాత్ర


పాదయాత్రలో కుప్పనపల్లె, పాతపేట వాసులు

బైరెడ్డిపల్లె: మండలంలోని కుప్పనపల్లె, పాతపేట గ్రామానికి చెందిన 50 మంది రైతులు గురువారం తిరుమలకు పాదయాత్రగా బయలుదేరి వెళ్లారు. ఉదయం కడప నత్తం శ్రీనల్లగుండ్రయ్యస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రతి ఏటా ఆనవాయితీగా శ్రావణమాసంలో తిరుమలకు పాదయాత్ర వెళ్తున్నామన్నారు. వర్షాలు బాగా పడాలని, రైతులు సుభిక్షంగా ఉండాలని స్వామిని వేడుకోనున్నట్లు తెలిపారు.

మూఢ విశ్వాసాలను రూపుమాపుదాం


మాసపత్రికను ప్రారంభిస్తున్న దృశ్యం

పలమనేరు: మూఢ విశ్వాసాలను రూపుమాపడమే జనవిజ్ఞానం పత్రిక లక్ష్యమని పలమనేరు రచయితల సంఘ నాయకుడు బాలాజి తెలిపారు. జనవిజ్ఞానం తొలి సంచికను గురువారం ఇక్కడ ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ సమాజంలో మూఢ విశ్వాసాలను పోగొట్టి, శాస్త్రీయంగా అవగాహన పెంచేందుకు మాసపత్రికను ప్రారంభించామన్నారు. యుగంధర్‌బాబు, శ్రీరామచంద్రమూర్తి, మలిశెట్టి శ్యామ్‌ప్రసాద్ పాల్గొన్నారు.

మదర్‌థెరిసా విద్యార్థుల ప్రతిభ


చందనశ్రీ, నిహారిక, చందన, రాంసాయి

గంగవరం: ఎస్వీ యూనివర్సిటీ విడుదల చేసిన డిగ్రీ మొదటి సెమిస్టర్ ఫలితాల్లో మండలంలోని మదర్‌థెరిసా కళాశాల విద్యార్థులు విశేష ప్రతిభ కనబరిచి ఉత్తమ ఫలితాలు సాధించినట్లు కరెస్పాండెంట్ రవీంద్రబాబు గురువారం తెలిపారు. బీసీఏ, బీబీఏ, బీసీఏ(ఏఐ), బీకాంలో చందన శ్రీ, నిహారిక, ఆక్సా, దివ్య, కిరణ్‌కుమార్, గీతాంజలి, పూజ, చందన, రుచిత, రుబియాతాజ్, తేజశ్రీ, రాంసాయి, యశ్వంత్ జీఎస్‌జీపీఏ సాధించి కళాశాల స్థాయిలో టాపర్స్‌గా నిలిచారన్నారు. మొదటి సంవత్సరం మొదటి సెమిస్టర్‌లో 325 డిస్టింక్షన్లు, 141 ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణులైనట్లు తెలిపారు. ఇంతటి విజయాన్ని సాధించిన విద్యార్థులను కళాశాల చైర్మన్ సునీల్, అకడమిక్ డైరెక్టర్ రాజేంద్రరెడ్డి, ప్రిన్సిపల్ మధుసూదన్‌రావు అభినందించారు.

రెవెన్యూ సిబ్బందికి ప్రశంసా పత్రాలు


ప్రశంసాపత్రాలు అందజేస్తున్న ఆర్డీఓ

సదుం: స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఉత్తమ సేవలు అందించిన రెవెన్యూ సిబ్బందికి పలమనేరులో నిర్వహించిన కార్యక్రమంలో ఆర్డీఓ మనోజ్‌కుమార్‌రెడ్డి ప్రశంసాపత్రాలు అందజేశారు. డీటీ కుమార్, ఆర్‌ఐ ఫణీంద్ర, వీఆర్వోలు పురుషోత్తం, బావాజి, సర్వేయర్ ఉస్మాన్ ఘని, కంప్యూటర్ ఆపరేటర్ వీరభద్ర, వీఆర్‌ఏ హరికుమార్ ఆయన చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు అందుకున్నారు.

పారిశుధ్య కార్మికుల సేవలు వెలకట్టలేనిది


పారిశుధ్య కార్మికులకు పాదపూజ

వి.కోట: పారిశుధ్య కార్మికుల సేవలు వెలకట్టలేనిదని వి.కోట మేజర్ పంచాయతీ సర్పంచ్ పీఎస్ లక్ష్మి అన్నారు. గురువారం పట్టణంలోని మేజర్ పంచాయతీ కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా పారిశుధ్య కార్మికులకు సర్పంచ్ లక్ష్మి, ఆమె తనయుడు వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి పీఎస్ నాగరాజు వారికి కాళ్లు కడిగి పాదపూజ చేసి వారి సేవలను కొనియాడారు.

కార్యాలయంలోనే బుట్టలు


సదుం: ఎంపీడీఓ కార్యాలయంలో ఉన్న బుట్టలు

సదుం: క్లాప్ ప్రోగ్రామ్‌లో భాగంగా ఇంటింటా చెత్త సేకరణ కోసం పంపిణీ చేసేందుకు వచ్చిన బుట్టలు గత కొన్నిరోజులుగా అలానే ఎంపీడీఓ కార్యాలయంలో ఉన్నాయి. ఎందుకనో అధికారులు వీటిని పంపిణీ చేయలేదు. వీటిని పంపిణీ చేసి, మెరుగైన పారిశుధ్యానికి అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.